www.eenadupratibha.net

# డీఎస్సీ – 2001

## స్కూల్ అసిస్టెంట్స్ – సోషల్ స్టడీస్

## ప్రీవియస్ పేపర్

### మెథడాలజీ

**1.** మృత్తికా క్రమక్షయం పాఠ్య విషయ బోధన విద్యార్థిలో ప్రధానంగా ఏ సాంఘిక శాస్త్ర లక్ష్యాన్ని సాధించడానికి ఉద్దేశించడమైంది?

1) మృత్తికల ప్రాముఖ్యాన్ని గురించి అవగాహనను పెంచడం  2) శాస్త్రీయ దృక్పథం

3) భౌగోళికాంశాల జ్ఞానాన్ని అందించడం  4) పరిసరాల పరిరక్షణ

**2.** మానవ సంబంధాలను సమగ్రంగా చర్చించే శాస్త్రం .............

1) సామాజిక శాస్త్రం  2) రాజనీతి శాస్త్రం  3) సాంఘిక శాస్త్రం  4) భౌగోళిక శాస్త్రం

**3.** 'భారతదేశం – భిన్నత్వంలో ఏకత్వం' పాఠాన్ని బోధించిన తర్వాత విద్యార్థి జాతీయ సమైక్యతపై వ్యాసం రాశాడు. ఈ చర్య వల్ల అతడు ఏ లక్ష్యం సాధించాడని చెప్పవచ్చు?

1) వైఖరి  2) విలువ  3) జ్ఞానం  4) ఆసక్తి

**4.** సాంఘిక శాస్త్రాన్ని సమైక్యతా రీతిలో బోధించడం వల్ల విద్యార్థి .............

1) ఒక విషయంతో సంబంధం ఉండే ఇతర విషయాలను అవగాహన చేసుకుంటాడు

2) విషయం పట్ల స్థిరమైన అభిప్రాయం ఏర్పరుచుకుంటాడు

3) వివిధ విషయాల మధ్య ఉండే వైరుధ్యానికి సంబంధించిన జ్ఞానాన్ని పొందుతాడు

4) అర్థరహితమైన సమాచారాన్ని గుర్తిస్తాడు

**5.** సాంఘిక శాస్త్రంలో ప్రస్తుతాంశాలను (Current affairs) ఉపయోగించడంలో ముఖ్య ఉద్దేశం ఏమిటి?

1) వైజ్ఞానిక సమాచారాన్ని అందించడం  2) నూతన పోకడలను తెలియజేయడం

3) విద్యార్థులకు రాజకీయ జ్ఞానాన్ని అందించడం  4) నైతిక శక్తులను పెంపొందించడం

**6.** హిమాలయ పర్వతాలు అనే పాఠ్య విషయాన్ని బోధించడానికి మేలైన టెక్నిక్

1) హిమాలయాలపై తీసిన చలన చిత్రాన్ని ప్రదర్శించడం  2) హిమాలయాల ఛాయా చిత్రాలను ప్రదర్శించడం

3) భారతదేశ భౌతిక పటాన్ని ప్రదర్శించడం  4) హిమాలయాల నమూనా ఉపయోగించడం

**7.** డిమాండ్, సప్లయి పరివర్తనలను బోధించడంలో వాడే గ్రాఫ్ .............

1) నిటారు బార్ గ్రాఫ్  2) నిచ్చెన గ్రాఫ్  3) బార్ గ్రాఫ్  4) వక్ర గ్రాఫ్

**8.** మూల్యాంకనా ప్రక్రియలో మొదటి సోపానం .............

1) ప్రశ్నలను రాయడం  2) లక్ష్యాలను విద్యార్థి ప్రవర్తనా రూపంలో రాయడం

3) మూల్యాంకన సాధనాలను ఎన్నుకోవడం  4) బోధనా లక్ష్యాలను గుర్తించి, రూపొందించడం

**9.** సమాజంలోని స్థితిగతులను విద్యార్థులు బాగా అవగాహన చేసుకోవడానికి మీరు ఎన్నుకునే బోధనా టెక్నిక్ .............

1) క్షేత్ర పర్యటనలు  2) చర్చలు  3) కమ్యూనిటీ సర్వేలు  4) విజ్ఞాన యాత్రలు

**10.** కఠినస్థాయి ఆధారంగా ప్రాథమిక పాఠశాల స్థాయిలో అతి తక్కువ కఠిన స్థాయి సాధారణీకరణాలతో ఆరంభించి, క్రమేణా మాధ్యమిక, ఉన్నత పాఠశాల స్థాయి వరకు కఠినస్థాయిని పెంచేవిధంగా అభ్యసనా విషయాల పరిధిని విస్తరించే రీతిలో సాంఘిక శాస్త్ర విద్యా ప్రణాళిక వ్యవస్థీకరించే పద్ధతి?

www.eenadupratibha.net

1) కేంద్రీకృత ఉపగమం (Concentric approach) 2) అంశ ఉపగమం (Topical approach)
3) యూనిట్ ఉపగమం 4) సమస్యా ఉపగమం

**11.** నిగమన, ఆగమన ప్రక్రియల ద్వారా బోధనను చేపట్టే పద్ధతి .............
1) ప్రయోగాత్మక పద్ధతి 2) పర్యవేక్షితాధ్యయనం 3) ప్రాజెక్టు పద్ధతి 4) సమస్యా పద్ధతి

**12.** కిందివాటిలో విద్యార్థులకు ప్రాచీన సంస్కృతిని గురించి ప్రత్యక్ష అవగాహనను కలిగించేది ఏది?
1) ప్రాచీన సంస్కృతిపై నిపుణుల ఉపన్యాసాలు 2) శిలాశాసనాలు
3) చారిత్రక గ్రంథాలు 4) ప్రాచీన సంస్కృతికి సంబంధించిన చిత్రాల ఆల్బమ్

**13.** సాంఘిక శాస్త్ర బోధనకు ఉపయోగపడే బోధనా సామగ్రిని ఉపాధ్యాయుడు ఏ విధంగా సేకరించుకోవాలి?
1) స్వయంగా తయారు చేసుకోవాలి 2) విద్యార్థుల సహాయంతో తయారు చేసుకోవాలి
3) విద్యాశాఖ నుంచి పొందాలి 4) మార్కెట్ నుంచి కొనుక్కోవాలి

**14.** విద్యార్థులకు సుప్రీంకోర్టు అధికారాలను బోధించడానికి ఏ రకమైన చార్టు అనువుగా ఉంటుంది?
1) ఫ్లోచార్టు 2) స్ట్రిప్ చార్టు 3) పట్టిక చార్టు 4) బార్ చార్టు

**15.** ఏ పద్ధతిలో విద్యార్థి క్రియాశీలత జ్ఞాన రంగానికే పరిమితమైంది?
1) ప్రాజెక్టు పద్ధతి 2) కథన పద్ధతి 3) ఉపన్యాస పద్ధతి 4) సమస్యా పద్ధతి

**16.** సాంఘిక శాస్త్ర బోధనలో ఉపయోగించడానికి సాధారణంగా ప్రతి పాఠశాలకు అతి సమీప పరిసరాల్లో లభించే సహజ వనరు .............
1) నదులు 2) కొండలు 3) మృత్తికలు 4) అడవులు

**17.** విద్యార్థి అడవుల సంరక్షణకు సూచనలు ఇస్తాడు. ఇది ఏ లక్ష్యం స్పష్టీకరణ?
1) అవగాహన 2) ఆసక్తి 3) వినియోగం 4) జ్ఞానం

**18.** 'సాంఘిక శాస్త్ర పరికరాలను ఉపయోగించి గ్రహణాలు ఏర్పడే విధానాన్ని ప్రదర్శించడం' అనే కృత్యంలో ఇమిడి ఉన్న సామర్థ్యం-
1) పరికరాలను అమర్చే సామర్థ్యం 2) హస్తలాఘవం
3) పరికరాలను సేకరించే సామర్థ్యం 4) నమూనాలు తయారు చేసే సామర్థ్యం

**19.** కిందివాటిలో నిజమైన వస్తువును పోలి ఉండేది?
1) ఛాయా చిత్రం 2) రంగుల చిత్రం 3) నమూనా (Model) 4) డయాగ్రమ్

**20.** 'భారత రాజ్యాంగం – ఆదేశ సూత్రాలు' అనే విషయాన్ని బోధించడం ద్వారా కిందివాటిలో ఏ మౌలికాంశాన్ని సాధించవచ్చు?
1) శాస్త్రీయ దృక్పథం 2) మన సాంస్కృతిక వారసత్వం
3) భారతదేశ స్వాతంత్రోద్యమ చరిత్ర 4) స్త్రీ పురుషుల సమానత్వం

**21.** 'భారతదేశం – ఖనిజ సంపద' అనే పాఠాన్ని బోధించడానికి కిందివాటిలో మీరు ఏ రకమైన పటాన్ని ఎంచుకుంటారు?
1) రాజకీయ విభాగపటం 2) అవుట్‌లైన్ పటం 3) భౌతిక పటం 4) విస్తరణ పటం

**22.** విద్యార్థుల స్వీయాభిప్రాయల వ్యక్తీకరణకు అవకాశం కల్పించే బోధనా పద్ధతి ............
1) కథన పద్ధతి 2) పాత్రాభినయం 3) చర్చాపద్ధతి 4) పర్యవేక్షిత అధ్యయనం

**23.** కిందివాటిలో వ్యక్తి నిష్ఠతకు తావివ్వని ప్రశ్న ఏది?
1) భారతదేశం రాజధాని ఏది?
2) భారతదేశంలో వ్యవసాయ లక్షణాలను వివరించండి.
3) భారతదేశంలో అడవులను అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఏది?
4) భారతదేశంలో జనాభా పెరుగుదల వల్ల కలిగే సమస్యలేవి?

**24.** సామాజిక శాస్త్రాల నుంచి ఏ అంశాలను సాంఘిక శాస్త్రంలోకి తీసుకున్నారు?

1) పరిశోధనా ప్రక్రియలు 2) ప్రాథమిక భావనలు 3) సిద్ధాంతాలు 4) నూతన దృక్పథాలు

**25.** కిందివాటిలో ప్రత్యక్ష అనుభవాలను కలిగించే బోధనా ప్రక్రియ ...........

1) క్షేత్ర పర్యటనలు 2) నిపుణుల ఉపన్యాసాలు 3) వాగ్వాదం (Debate) 4) నాటకాలు

**26.** జన్మభూమి కార్యక్రమంలోని గ్రామసభ గురించి విద్యార్థులకు అవగాహన కలిగించడానికి ఉపాధ్యాయుడు మాదిరి గ్రామ సభను నిర్వహించాడు. అతడు అనుసరించిన బోధనా టెక్నిక్

1) పాత్రాభినయం 2) చర్చ 3) నాటకీకరణం 4) సిమ్యులేషన్

**27.** సాంఘికశాస్త్రంలో ఒక యూనిట్‌ను బోధించిన తర్వాత దానిలోని ముఖ్యాంశాలను సమీక్షించి, సారాంశ రూపంలో విద్యార్థులకు చెప్పడానికి అనువైన పద్ధతి ...........

1) చర్చా పద్ధతి 2) యూనిట్ పద్ధతి 3) ఉపన్యాస పద్ధతి 4) కథా పద్ధతి

**28.** మనదేశంలో జనాభా పెరుగుదలను అరికట్టడానికి మీరు ఇచ్చే సూచనలేమిటి? పై ప్రశ్న ఏ లక్ష్యాన్ని మాపనం చేస్తుంది?

1) అవగాహన 2) ఆసక్తి 3) జ్ఞానం 4) వినియోగం

**29.** పాఠ్య పథకాన్ని తయారుచేయడంలో మొదటి సోపానం ................

1) అభ్యాసనా కృత్యాలను రూపొందించడం 2) లక్ష్యాలను రూపొందించడం

3) ఉన్ముకీకరణం 4) బోధనోపకరణాలను రూపొందించడం

**30.** కిందివాటిలో దృశ్య శ్రవణ ఉపకరణం ................

1) ఛాయాచిత్రం 2) స్లైడ్ 3) టెలివిజన్ 4) రేడియో

**31.** సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడికి సాంఘికశాస్త్ర పాఠ్యపుస్తకం ఈ కృత్యానికి బాగా ఉపకరిస్తుంది.

1) రోజువారీ బోధనా ప్రణాళికను రూపొందించడానికి 2) విద్యార్థులకు నియోజనాలను ఇవ్వడానికి (Assignments)

3) బోధనా సమయంలో తరగతి గదిలో పఠనానికి 4) పరీక్షలో ప్రశ్నలను ఇవ్వడానికి

**32.** రిసోర్స్ యూనిట్‌ను ప్రధానంగా ఎవరి ఉపయోగం కోసం ఉద్దేశించారు?

1) ఉపాధ్యాయులు 2) విషయనిపుణులు 3) విద్యార్థులు 4) పర్యవేక్షకులు

**33.** సాంఘీకృత ఉద్గార పద్ధతి విజయవంతమవడానికి ఏ చర్యను ప్రముఖమైందిగా చెప్పవచ్చు?

1) విషయానికి సంబంధించిన అన్ని విషయాలను చర్చించడం 2) విద్యార్థులు ముందుగానే విషయంపై తయారవడం

3) చర్చలో విద్యార్థులందరూ పాల్గొనడం 4) గ్రూపు అధ్యక్షుడు తటస్థంగా ఉండటం

**34.** భారతదేశ విదేశాంగ విధానం అనే పాఠం విద్యార్థిలో ప్రముఖంగా ఏ భావనను అభివృద్ధి పరచడానికి దోహదపడుతుంది?

1) లౌకికతత్వం 2) మన సాంస్కృతిక వారసత్వం

3) ప్రజాస్వామ్యం 4) అంతర్జాతీయ అవగాహన

**35.** 'వినియోగం' అనే లక్ష్యానికి చెందని స్పష్టీకరణ ................

1) సాధారణీకరించడం 2) పరిష్కారాన్ని సూచించడం 3) సంబంధాలను గుర్తించడం 4) ఫలితాలను ఊహించడం

**36.** సాంఘికశాస్త్ర బోధన ప్రధాన ఉద్దేశం ................

1) సాంఘిక శిక్షణ 2) నాయకత్వ శిక్షణ 3) జ్ఞానార్జన 4) మతపరమైన శిక్షణ

## కంటెంట్

**37.** భారతదేశం ప్రపంచ బ్యాంకు ద్వారా తీసుకునే నిధులు ఏ ఖాతాలో చేరతాయి?

1) కరెంట్ ఖాతా 2) రెవెన్యూ వ్యయ ఖాతా 3) మూలధనం ఖాతా 4) అధికారిక పరిష్కార ఖాతా

**38.** మనదేశంలో పేదరిక నిర్మూలనకు ప్రాధాన్యం ఇచ్చిన పంచవర్ష ప్రణాళిక ................

1) రెండో పంచవర్ష ప్రణాళిక
2) నాలుగో పంచవర్ష ప్రణాళిక
3) మొదటి పంచవర్ష ప్రణాళిక
4) మూడో పంచవర్ష ప్రణాళిక

**39.** ఆర్థిక వ్యవస్థ తృతీయ రంగానికి చెందని అంశం

1) రవాణా 2) భవన నిర్మాణం 3) కంప్యూటర్లు 4) బ్యాంకింగ్

**40.** లాభదాయకమైన ఉపాధిలో ఉండి తమ శక్తికి తగిన పనిచేయనివారిని ఏమంటారు?

1) స్వచ్ఛంద నిరుద్యోగులు
2) అల్పఉపాధి గలవారు
3) ప్రచ్ఛన్న నిరుద్యోగులు
4) అనిచ్ఛాపూర్వక నిరుద్యోగులు

**41.** పారిశ్రామిక వృద్ధిని సూచికగా తీసుకుంటే ప్రాంతీయాభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉండే రాష్ట్రం

1) మహారాష్ట్ర 2) పశ్చిమ బెంగాల్ 3) పంజాబ్ 4) గుజరాత్

**42.** మనదేశంలో అవ్యవస్థీకృత రంగంలోని పరిశ్రమ

1) ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ
2) వస్త్ర పరిశ్రమ
3) చేనేత పరిశ్రమ
4) రసాయన పరిశ్రమ

**43.** పిల్లలందరికీ విద్యను అందించడం అనేది ఏ రకమైన బాలల హక్కుల పరిరక్షణ అవుతుంది?

1) అభివృద్ధి హక్కు 2) భాగస్వామ్య హక్కు 3) జీవించే హక్కు 4) రక్షణ హక్కు

**44.** విశ్వవ్యాప్త మానవ హక్కుల ప్రకటన (Universal Declaration of Human Rights)ను ఐక్యరాజ్యసమితి ఏ సంవత్సరంలో ఆమోదించింది?

1) 1947 2) 1950 3) 1945 4) 1948

**45.** బాలల సంక్షేమం కోసం కార్యక్రమాలను అమలుచేసే ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ

1) యునెస్కో (UNESCO) 2) ప్రపంచ వాణిజ్య సంస్థ 3) యూనిసెఫ్ (UNICEF) 4) ప్రపంచ ఆరోగ్య సంస్థ

**46.** సార్క్‌లో సభ్యత్వం లేని దేశం ................

1) శ్రీలంక 2) అఫ్గానిస్థాన్ 3) పాకిస్థాన్ 4) నేపాల్

**గమనిక:** అఫ్గానిస్థాన్ సార్క్‌లో 2007లో సభ్యదేశంగా చేరింది.

**47.** భారతదేశం, అమెరికా సంయుక్తరాష్ట్రాల మధ్య అపార్థాలకు ఒక కారణం ................

1) ఉత్తర వియత్నాంపై బాంబు దాడులు ఆపాలని భారత్ కోరడం
2) పంచశీల ఒప్పందంపై భారతదేశం సంతకాలు చేయడం
3) భారతదేశం స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అవలంబించడం
4) అమెరికా ఇచ్చిన రుణాలు సకాలంలో చెల్లించకపోవడం

**48.** జన్మభూమి ఆశయం కానిది ................

1) అందరికీ విద్యా సదుపాయాల కల్పన
2) సాంకేతిక పరిజ్ఞానాన్ని నిత్యజీవితంలో ఉపయోగించడం
3) అడవుల సంరక్షణ
4) అందరికీ గృహవసతి కల్పన

**49.** మన రాజ్యాంగంలోని ఏ అధికరణం పిల్లలను కష్టతరమైన పనుల కోసం వినియోగించకుండా నిషేధించింది?

1) 24వ అధికరణం 2) 28వ అధికరణం 3) 16వ అధికరణం 4) 21వ అధికరణం

**50.** భిన్నత్వంలో ఏకత్వం అంటే ఏమిటి?

1) సంపూర్ణ ఏకత్వం
2) సాంస్కృతిక వైరుధ్యాలను వ్యతిరేకించడం
3) అన్ని వైవిధ్యాలకు తగిన గౌరవం పొందడం
4) సామాజిక వైరుధ్యాలను వ్యతిరేకించడం

**51.** భారత జాతీయ ఉద్యమంలో అతివాద నాయకుడు ...............

1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర్ తిలక్ 3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్‌షా మెహతా

**52.** కిందిపటంలో 'వెనెషియా'ను సూచించే అక్షరం ఏది?



1) B 2) D

3) A 4) C

**53.** స్వాతంత్ర్యానికి పూర్వం ఎవరు రూపొందించిన ప్రణాళికలో భారతదేశ విభజన ఉంది?

1) మౌంట్ బాటన్ 2) జవహర్‌లాల్ నెహ్రూ 3) సైమన్ 4) లార్డ్ వేవెల్

**54.** ఎవరి బోధనల కారణంగా భారతదేశంలో భక్తి ఉద్యమం సంభవించింది?

1) హైందవ సన్యాసులు 2) జొరాస్ట్రియన్ సన్యాసులు 3) బౌద్ధ సన్యాసులు 4) సూఫీ సన్యాసులు

**55.** మహామోక్ష పరిషత్తును నిర్వహించిన రాజు ...............

1) సముద్రగుప్తుడు 2) అశోకుడు 3) కనిష్కుడు 4) హర్షవర్ధనుడు

**56.** ప్రాచీన భారతదేశంలో బౌద్ధమతం ప్రజాభిమానం పొందడానికి ప్రధాన కారణం ...............

1) వైదిక ఆచారాలను సమర్థించడం 2) వర్ణ వ్యవస్థను తిరస్కరించడం

3) వేదాలను అంగీకరించడం 4) క్రతువులను సమర్థించడం

**57.** యూరప్‌లో కమ్యూనిజమ్ ప్రభావాన్ని నివారించడానికి అమెరికా చేపట్టిన పథకం ...............

1) ట్రూమన్ సిద్ధాంతం 2) రూజ్వెల్ట్ సిద్ధాంతం 3) మార్షల్ ప్రణాళిక 4) మాల్తోవ్ ప్రణాళిక

**58.** ఫాసిజమ్ సిద్ధాంతం కానిది ...............

1) వైయక్తిక వాదాన్ని విశ్వసించడం 2) నియంతృత్వాన్ని విశ్వసించడం

3) ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించడం 4) శాంతిపట్ల అవిశ్వాసం

**59.** రష్యాలో అధికారం చేపట్టిన తర్వాత బోల్షివిక్ పార్టీ చేపట్టిన చర్య ...............

1) ఫ్యాక్టరీల యాజమాన్యాన్ని పార్టీకి అప్పగించడం 2) ప్రజల నుంచి రుణాలు వసూలు చేయడం

3) ప్రైవేటు ఆస్తిని రద్దు చేయడం 4) ఫ్యాక్టరీల యజమానులకు ఓటు హక్కు ఇవ్వడం

**60.** వర్సైల్ సంధి కారణంగా ఎక్కువ భూభాగాలను కోల్పోయిన దేశం

1) ఆస్ట్రియా 2) జర్మనీ 3) ప్రష్యా 4) ఫ్రాన్స్

**61.** నల్లమందు యుద్ధాలు ఏయే దేశాల మధ్య జరిగాయి?

1) చైనా, జపాను 2) చైనా, రష్యా 3) చైనా, ఫ్రాన్స్ 4) చైనా, ఇంగ్లండ్

**62.** సామ్రాజ్యవాద విధానాల్లో అత్యంత శక్తిమంత అంశం ...............

1) రాజకీయ అధికారం సంపాదించడం 2) జాతి గౌరవం

3) బలవంతంగా భౌతిక ప్రయోజనాలు పొందడం 4) మతవ్యాప్తి

**63.** గంగా – సింధు మైదానంలో వరదల మూలంగా ప్రాచీన కాలంలో ఏర్పడిన ఒండలి మైదానాన్ని ఏమంటారు?

1) భంగర్ 2) భాబర్ 3) టెరాయి 4) ఖాదర్

**64.** హీరాకుడ్ ప్రాజెక్టు వల్ల ప్రయోజనం పొందుతున్న రాష్ట్రం ...............

1) ఉత్తరప్రదేశ్ 2) మధ్యప్రదేశ్ 3) ఒరిస్సా 4) పశ్చిమబెంగాల్

**65.** అలక్‌నంద, భగీరథీ సెలయేర్ల కలయిక వల్ల ఏర్పడిన నది ...............

1) గోదావరి 2) గంగా 3) సింధు 4) బ్రహ్మపుత్ర

**66.** భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తి అతి తక్కువగా ఉండటానికి కారణం ఏమిటి?

1) బహుళ పంటల పద్ధతులు 2) బీడు భూముల్లో వ్యవసాయం చేయడం

3) సంకరజాతి వ్యవసాయం 4) అనిశ్చిత వర్షపాతం

**67.** మనదేశంలో పొడవైన జాతీయ రహదారి ఏది?

1) అయిదో నెంబరు జాతీయ రహదారి 2) ఎనిమిదో నెంబరు జాతీయ రహదారి

3) ఏడో నెంబరు జాతీయ రహదారి 4) ఆరో నెంబరు జాతీయ రహదారి

**68.** భారతదేశంలో ప్రైవేటు రంగంలో చమురుశుద్ధి పరిశ్రమ ఎక్కడ ఉంది?

1) ట్రాంబే 2) బరౌనీ 3) దిగ్బాయి 4) నూన్‌మతి

**69.** మనదేశంలో బెరైటీస్ నిక్షేపాలు ఎక్కువగా ఏ ప్రాంతంలో ఉన్నాయి?

1) తమిళనాడులోని దక్షిణ ప్రాంతం 2) కర్ణాటక తీరప్రాంతం

3) దామోదర్ లోయ ప్రాంతం 4) ఆంధ్రప్రదేశ్‌లోని దక్కను భూభాగం

**70.** ఆపరేషన్ ఫ్లడ్ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం ...............

1) పాల ఉత్పత్తిని పెంచడం 2) చేపల ఉత్పత్తిని పెంచడం

3) విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని పెంచడం 4) వ్యవసాయాభివృద్ధి

**71.** భారతదేశంలో సుందరవనాలు ఉన్న ప్రాంతం ...............

1) పశ్చిమ కనుమలు 2) బెంగాల్ డెల్టా 3) హిమాలయా ప్రాంతం 4) అండమాన్ దీవులు

**72.** భారతదేశంలోని ఏయే రాష్ట్రాల సరిహద్దులు టిబెట్ సరిహద్దుతో కలుస్తున్నాయి?

1) సిక్కిం, బీహార్ 2) బీహార్, పశ్చిమ బెంగాల్ 3) సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్ 4) సిక్కిం, పశ్చిమబెంగాల్

**73.** ప్రత్యక్ష పన్నులకు ఉదాహరణ

1) ఆస్తి పన్ను 2) కస్టమ్ సుంకాలు 3) వినోదపు పన్ను 4) ఎక్సైజ్ సుంకాలు

**74.** 2001 – 2002 ఆర్థిక సంవత్సరానికి భారత ప్రభుత్వం ఏ రకమైన బడ్జెటును రూపొందించింది?

1) మిగులు బడ్జెటు 2) సంతులిత బడ్జెటు 3) సున్నా ఆధారిత బడ్జెటు 4) లోటు బడ్జెటు

**75.** భారతదేశ విదేశీమారక నిల్వలకు సంరక్షుడిగా వ్యవహరించే బ్యాంకు ...............

1) భారతీయ స్టేట్ బ్యాంకు 2) భారతదేశ పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు

3) నాబార్డు 4) భారతీయ రిజర్వు బ్యాంకు

**76.** కిందివాటిలో అభివృద్ధి వ్యయానికి ఉదాహరణ ...............

1) దేశ రక్షణకు అయ్యే ఖర్చు 2) జాతీయ రహదారులకు అయ్యే ఖర్చు

3) పరిపాలనకు అయ్యే ఖర్చు 4) వృద్ధాప్య పింఛన్లు

**77.** కిందివాటిలో ఆర్థిక సూచిక కానిది ఏది?

1) నగరీకరణ 2) పేదరికపు స్థాయిలో తగ్గుదల

3) తలసరి ఆదాయంలో పెరుగుదల 4) ఉపాధిలో పెరుగుదల

**78.** కింది చిత్రంలోని గుర్తు ఏ కదలికను నియంత్రించడానికి వాడతారు?



1) ఎడమ నుంచి వచ్చే వాహనాలను రమ్మని పిలవడానికి
2) ముందు నుంచి వచ్చే వాహనాలను ఆపడానికి
3) ముందు నుంచి వచ్చే వాహనాలను రమ్మని పిలవడానికి
4) కుడి నుండి వచ్చే వాహనాలను రమ్మని పిలవడానికి

**79.** జిల్లా పరిషత్ ఛైర్మన్‌ను ఎలా ఎన్నుకుంటారు?

1) జిల్లాలోని మండల పరిషత్ అధ్యక్షులు తమలో ఒకరిని జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఎన్నుకుంటారు.
2) జిల్లాలోని మండల పరిషత్‌లకు ఎన్నికైన సభ్యులు తమలో ఒకరిని జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఎన్నుకుంటారు.
3) జిల్లాలోని ఓటర్లు ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు.
4) జిల్లా పరిషత్‌కు ఎన్నికైన సభ్యులు తమలో ఒకరిని జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఎన్నుకుంటారు.

**80.** కిందివాటిలో రాజ్యం పట్ల పౌరుడి విధి ...............

1) పన్నులను చెల్లించడం 2) పెద్దలను గౌరవించడం
3) వ్యక్తిత్వాన్ని నిలుపుకోవడం 4) పొరుగువారికి సహాయపడటం

**81.** మన రాజ్యాంగంలోని ఏకకేంద్ర రాజ్య లక్షణం ...............

1) రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం ఉన్న స్వతంత్ర న్యాయస్థానం
2) ఉమ్మడి జాబితాలోని అంశాలపై కేంద్రానిదే పైచేయి
3) లిఖిత రాజ్యాంగం
4) ఆదేశ సూత్రాలను కలిగి ఉండటం

**82.** కేంద్ర మంత్రిమండలి సమష్టి బాధ్యత అంటే

1) రాజ్యాధినేతను కలుసుకోవడానికి మంత్రులందరికీ సమాన అవకాశం ఉండటం
2) ఉమ్మడిగా మంత్రులందరూ పార్లమెంటుకు జవాబుదారిగా ఉండటం
3) సంక్షేమ పథకాల అమలుకు కలిసికట్టుగా పనిచేయడం
4) నాయకుడి ఎన్నికలో అందరి మాటకు విలువ ఉండటం

**83.** ప్రాచీనకాలంలో పాలస్తీనాలో ఆవిర్భవించిన ప్రముఖమైన మతం ...............

1) ఇస్లాం 2) టావోయిజం 3) కన్ఫ్యూషనిజం 4) జూడాయిజం

**84.** కిందివారిలో పోస్టుకార్డు పద్ధతిని ఎవరు ప్రవేశపెట్టారు?

1) ర్యాలెండ్‌పాల్ 2) ఎలీవిట్నీ 3) జాన్ మెకడమ్ 4) ఆర్కిరైట్

**85.** కింది పటంలో కొలంబస్ ప్రయాణించిన సముద్ర మార్గాన్ని సూచించే అక్షరం ఏది?



1) B 2) D
3) A 4) C

**86.** ఫ్రెంచి విప్లవం సంభవించడానికి ప్రధాన కారణం ...............

1) మతాచార్యుల ప్రాబల్యం ఎక్కువగా ఉండటం 2) రాజుల నిరంకుశ పాలన
3) ఫ్రెంచి సమాజంలో మూడు వర్గాలు ఉండటం 4) అమెరికా స్వాతంత్ర్య ప్రకటన స్ఫూర్తి

**87.** ఐరోపాలో మధ్యయుగ లక్షణం కానిదేది?

1) భూస్వామ్య పద్ధతి
2) చిన్న స్వతంత్ర రాజ్యాలు
3) హేతువాదానికి ప్రాముఖ్యం
4) మతాధికారులకు అధిక ప్రాముఖ్యం

**88.** ప్రపంచంలో మొదటగా ప్రజాస్వామ్య పాలన ఆచరించినవారు ...............

1) భారతీయులు
2) అమెరికన్లు
3) రోమన్లు
4) గ్రీకులు

**89.** లోహయుగపు మొదటి దశలో మానవుడు పరికరాల తయారీలో దేన్ని ఉపయోగించేవాడు?

1) రాగి
2) స్టీలు
3) రాయి
4) ఇనుము

**90.** కింది సంప్రదాయ చిహ్నాల్లో 'భూమిని ఆనుకుని ఉన్న పొగమంచు'ను సూచించేది ఏది?

1) 
2) 
3) 
4) 

**91.** ఆకురాల్చే అరణ్యాల్లో పెరిగే వృక్షం ...............

1) కార్క్
2) టేకు
3) మహాగని
4) ఓక్

**92.** బాల్టిక్ సముద్రంలో లవణీయత తక్కువగా ఉండటానికి కారణం ...............

1) పెద్దమొత్తంలో వర్షపాతం సంభవించడం
2) అన్నివైపులా భూభాగం ఉండటం
3) మంచు కరిగిన నీటిని గ్రహించడం
4) అధిక ఉష్ణోగ్రత

**93.** భూకంపాలు వచ్చినప్పుడు, భూమి ఉపరితలంపై సంభవించే నష్టానికి కారణమయ్యే తరంగాలు ...............

1) S – తరంగాలు
2) T – తరంగాలు
3) P – తరంగాలు
4) L – తరంగాలు

**94.** దక్షిణార్ధగోళంలో పశ్చిమ పవనాలు ఏ దిశ నుంచి వీస్తాయి?

1) ఆగ్నేయం
2) వాయవ్యం
3) నైరుతి
4) ఈశాన్యం

**95.** ఒక ప్రదేశం ఉష్ణోగ్రత తగ్గినప్పుడు అక్కడి వాతావరణ పీడనం ...............

1) పెరుగుతుంది
2) మార్పు ఉండదు
3) అనులోమానుపాతంలో ఉంటుంది
4) తగ్గుతుంది

**96.** భూమధ్య రేఖాప్రాంతాల కంటే ధ్రువ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండటానికి ప్రధాన కారణం ...............

1) ధ్రువ ప్రాంతాల్లో సూర్య కిరణాలు ఏటవాలుగా ప్రసరించడం
2) ధ్రువ ప్రాంతాలు మంచుతో కప్పి ఉండటం
3) ధ్రువప్రాంతాల్లో వర్షాలు ఎక్కువగా కురవడం
4) ధ్రువప్రాంతాల్లో పగటి సమయం ఎక్కువగా ఉండటం

**97.** మనదేశంలో సామ్యవాద స్థాపనకు తోడ్పడే విధంగా రాజ్యాంగంలో పొందుపరచిన ఒక అంశం ...............

1) భారీప్రాజెక్టుల నిర్మాణం
2) స్త్రీ, పురుషులకు సమానంగా వేతనాలు ఇవ్వాలి
3) బ్యాంకుల జాతీయకరణ
4) జాతీయ రహదారుల నిర్మాణం

**98.** ఏ శిఖరాగ్ర సమావేశంలో అలీన విధానం ఒక ఉద్యమ రూపం దాల్చింది?

1) న్యూఢిల్లీ సమావేశం
2) బెల్‌గ్రేడ్ సమావేశం
3) కైరో సమావేశం
4) లుసాకా సమావేశం

**99.** మనదేశంలో లౌకిక తత్వ పరిరక్షణకు తోడ్పడే ఒక చర్య ...............

1) పాఠశాలల్లో మత విద్యను బోధించడం
2) మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం

3) అన్ని మతాలవారు కలిసి జాతీయ పండుగలు జరుపుకోవడం

4) మత విశ్వాసాలను ప్రజల్లో వ్యాప్తిచేయడం

**100.** ప్రజాస్వామ్య విధానం విజయవంతమవడానికి బాగా దోహదపడేది ...............

1) మంచి పౌరులు
2) బహుళపార్టీ రాజకీయ వ్యవస్థ
3) వయోజన ఓటుహక్కు
4) పార్లమెంటరీ విధానం

**101.** ఆంధ్రలో హోమ్‌రూల్ (Home rule) ఉద్యమ వ్యాప్తికి తోడ్పడిన మహిళ ...............

1) సరోజినీ నాయుడు
2) విజయలక్ష్మి పండిట్
3) అనిబిసెంట్
4) దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

**102.** క్రిప్స్ రాయబారం ప్రధాన ఉద్దేశం

1) భారతీయులు రెండో ప్రపంచ యుద్ధంలో బ్రిటిషర్లకు సహాయపడటం
2) భారతదేశ పాలనలో భారతీయులకు కూడా స్థానం కల్పించడం
3) శాసనోల్లంఘన ఉద్యమాన్ని నిలిపివేయడం
4) భారతదేశంలో జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం

**103.** భారతదేశంలో సతీసహగమనం దురాచారాన్ని రూపుమాపడానికి ప్రయత్నించిన గవర్నరు జనరల్

1) రాబర్టు క్లైవ్
2) వారన్ హేస్టింగ్స్
3) కారన్ వాలిస్
4) విలియం బెంటింక్

**104.** 18వ శతాబ్దంలో ఆంగ్లేయులు, ఫ్రెంచివారికి మధ్య స్పర్థలకు కేంద్రస్థానమైన కర్ణాటక రాజధాని ...............

1) మైసూరు పట్టణం
2) ఆర్కాటు పట్టణం
3) చెన్న పట్టణం
4) శ్రీరంగ పట్టణం

**105.** ఉత్పత్తిదారులు, వినియోగదారుల మధ్య అంతశ్చర్య ద్వారా ధర నిర్ణయం జరిగే ఆర్థిక వ్యవస్థ ...............

1) పెట్టుబడిదారీ వ్యవస్థ
2) మార్కెట్ వ్యవస్థ
3) సామ్యవాద వ్యవస్థ
4) మిశ్రమ వ్యవస్థ

**106.** కిందివాటిలో మాధ్యమిక వస్తువు ఏది?

1) టెలివిజన్
2) చొక్కా
3) కలం
4) వరి ధాన్యం

**107.** ఆంధ్రప్రదేశ్ పటంలో 'C' అక్షరం ఏ జిల్లాను సూచిస్తుంది?




1) వరంగల్
2) ఆదిలాబాద్
3) కరీంనగర్
4) నిజామాబాద్

**108.** రుతువులు ఏర్పడటానికి ప్రధాన కారణం ...............

1) భూమి అక్షం వంగి ఉండటం
2) భూపరిభ్రమణం
3) భూమి గుండ్రంగా ఉండటం
4) భూభ్రమణం

**109 నుంచి 138 వరకు ఎడ్యుకేషనల్ సైకాలజీ ప్రశ్నలు**

## జనరల్ నాలెడ్జ్

**139.** అంజాద్ అలీఖాన్ ఏ సంగీత వాయిద్యంలో ప్రావీణ్యుడు?

1) తబల
2) సారంగి
3) సరోద్
4) సంతూర్

**140.** చత్తీస్‌గఢ్ రాష్ట్ర మొదటి గవర్నర్ ...............

1) సుర్జీత్‌సింగ్ బర్నాలా
2) దినేష్ నందన్ సహాయ్
3) వేద్‌ప్రకాశ్ మార్వా
4) ప్రభాత్‌కుమార్

**141.** 'పరమ్ వీర్‌చక్ర' పతకాన్ని ఏ లోహంతో తయారుచేస్తారు?

1) రాగి 2) వెండి 3) బంగారం 4) కంచు

**142.** ఔషధాలను గురించి చెప్పే వేదం ...............

1) అథర్వణ వేదం 2) రుగ్వేదం 3) సామవేదం 4) యజుర్వేదం

**143.** మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలను ఏ దేశం నుంచి గ్రహించారు?

1) ఫ్రాన్స్ 2) ఐర్లాండ్ 3) యునైటెడ్ కింగ్‌డమ్ 4) కెనడా

**144.** 'ట్రాకోమా' అనే వ్యాధి శరీరంలోని ఈ భాగానికి సోకుతుంది

1) చెవి 2) ముక్కు 3) నాలుక 4) కళ్లు

**145.** 'న్యూమిస్ మాటిక్స్' (Numis matics) దేన్ని అధ్యయనం చేస్తుంది?

1) నాణేలు 2) స్టాంపులు 3) తాళపత్రాలు 4) అంతరిక్షం

**146.** కృష్ణానది మన రాష్ట్రంలోకి ఈ జిల్లాలో ప్రవేశిస్తుంది

1) గుంటూరు 2) నల్గొండ 3) మహబూబ్‌నగర్ 4) కర్నూలు

**147.** 'సబ్‌మెరైన్'ను (Submarine) ఎవరు కనుక్కున్నారు?

1) బెల్ 2) బ్రెక్వెట్ 3) బుష్‌వెల్ 4) బర్లీనర్

**148.** ప్రపంచంలో అన్నింటికంటే ఎత్తయిన విమానాశ్రయం ఏ దేశంలో ఉంది?

1) టిబెట్ 2) భూటాన్ 3) అమెరికా 4) ఆస్ట్రేలియా

**149.** ఏ ప్రముఖుడి పుట్టిన రోజును 'దేశ్ ప్రేమ్ దివస్'గా పాటిస్తున్నాం?

1) జవహర్‌లాల్ నెహ్రూ 2) మహాత్మాగాంధీ 3) బాల గంగాధర్ తిలక్ 4) సుభాష్‌చంద్రబోస్

**150.** 'నీప' (Nepa) ఏ వస్తువు వ్యాపార నామం ...............

1) సిగరెట్ 2) న్యూస్ ప్రింట్ 3) కెమెరా 4) టైరులు

**151.** ఫ్రాన్సు దేశ సైనికుడిని ఏమని పిలుస్తారు?

1) పూలు 2) టామి అర్కిన్స్ 3) జవాన్ 4) జి.ఐ.

**152.** ఆక్సిజన్ సిలిండర్ లేకుండా ఎవరెస్ట్ శిఖరాన్ని ఎక్కిన మొదటి భారతీయుడు ...............

1) జుంకోతేబి 2) పూడార్జీ 3) సంఘ షర్పా 4) కుషంగ్ డార్జీ

**153.** 'ప్రతి కంటిలోని ప్రతి కన్నీటి బొట్టును తుడవటమే నా అంతిమ లక్ష్యం' అని అన్నదెవరు

1) సర్దార్ వల్లభాయ్ పటేల్ 2) మహాత్మాగాంధీ 3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లాల్‌బహదూర్ శాస్త్రి

**154.** బాబ్రీ మసీదు సంఘటనపై దర్యాప్తు జరుపుతున్న కమిషన్ ...............

1) వెంకటస్వామి కమిషన్ 2) వర్మ కమిషన్ 3) ఆనంద్ కమిషన్ 4) లిబర్‌హామ్ కమిషన్

**155.** జూన్ 2001లో మణిపూర్ రాష్ట్ర ప్రజలు అసెంబ్లీపై దాడి జరిపిన ఘటనలో గాయపడిన స్పీకరు

1) ఎల్. తోంబాసింగ్ 2) సపం ధనుంజయ్ సింగ్ 3) పి. ఆచౌవ్‌సింగ్ 4) ఎన్. బిహారీసింగ్

**156.** భారత భూభాగం నుంచి ప్రయోగించిన మొదటి ఉపగ్రహం ...............

1) ఆపిల్ 2) ఆర్యభట్టా 3) రోహిణి – 1 4) భాస్కర

**157.** సెప్టెంబరు 6, 2000లో తువాలు దీవి సభ్యత్వం తీసుకోవడంతో ఐక్యరాజ్యసమితిలోని సభ్య దేశాల సంఖ్య ...............

1) 189 2) 179 3) 169 4) 159

**158.** భారతదేశంలో ప్రస్తుతం ఉన్న పురాతన వార్తాపత్రిక ...............

1) దిగ్‌దర్శన్ 2) బాంబే సమాచార్ 3) టైమ్స్ ఆఫ్ ఇండియా 4) బెంగాల్ గెజిట్

www.eenadupratibha.net

**159.** ప్రపంచ బ్యాంక్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

1) జెనీవా 2) న్యూయార్క్ 3) ప్యారిస్ 4) వాషింగ్టన్

**160.** అంతరిక్షంలో నడిచిన మొదటి మహిళ ...............

1) వెలంటీనా తెరిష్కోవా 2) సాలీ రైడ్ 3) కల్పనా చావ్లా 4) స్వెత్లానా సవిట్‌స్కాయ

**161.** కాశీ భాషను ఏ రాష్ట్రంలో మాట్లాడతారు?

1) సిక్కిం 2) మిజోరం 3) మేఘాలయ 4) నాగాలాండ్

**162.** 'షామ్రాక్' ఏ దేశ జాతీయ చిహ్నం?

1) ఐర్లాండ్ 2) ఇటలీ 3) స్పెయిన్ 4) ఫ్రాన్స్

**163.** యాలకులను ఎక్కువగా ఉత్పత్తి చేసే రాష్ట్రం?

1) గుజరాత్ 2) కర్ణాటక 3) ఉత్తరప్రదేశ్ 4) మహారాష్ట్ర

**164.** ఐ.సి.సి.ఆర్. (ICCR)

1) ఇంటర్‌నెట్ కంప్యూటింగ్ కమ్యూనికేషన్స్ రిలేషన్స్ 2) ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్

3) ఇంటర్మీడియట్ కౌన్సిల్ ఆఫ్ కాలేజియేట్ రిసెర్చ్ 4) ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్

**165.** క్వీన్ ఎలిజబెత్ – 1 జీవితంపై తీసిన 'ఎలిజబెత్' సినిమా నిర్దేశకులు

1) షాజీ ఎన్. కరుణ్ 2) బుద్ధదేవ్‌దాస్ గుప్తా 3) శేఖర్ కపూర్ 4) శేఖర్ సుమన్

**166.** జార్ఖండ్ రాష్ట్ర సరిహద్దులు

1) బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ పశ్చిమ బెంగాల్ 2) బీహార్, మధ్యప్రదేశ్ పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్

3) బీహార్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్ 4) బీహార్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా

**167.** బంగ్లాదేశ్ మినహా మిగతా ఎనిమిది టెస్ట్ మ్యాచ్‌లు ఆడే దేశాలపై సెంచరీలు సాధించిన మొదటి ఆటగాడు

1) స్టీవ్ వా 2) సచిన్ టెండూల్కర్ 3) గారీ కిర్‌స్టన్ 4) సనత్ జయసూర్య

**168.** ఇన్ఫోసిస్ సిటీ ఈ నగరం దగ్గర ఉంది?

1) బెంగళూరు 2) చెన్నై 3) చండీగఢ్ 4) కోల్‌కతా

**169.** 'స్క్వాష్' అనే పదం ఏ ఆటకు సంబంధించింది?

1) గోల్ఫ్ 2) ఫుట్‌బాల్ 3) బ్యాడ్మింటన్ 4) టెన్నిస్

**170.** 'సిడ్నీ ఒలింపిక్స్ – 2000'లో అత్యధిక పతకాలను గెలుచుకున్న దేశం ...............

1) చైనా 2) రష్యా

3) ఆస్ట్రేలియా 4) యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా

**జవాబులు**

**1-4; 2-3; 3-1; 4-1; 5-2; 6-1; 7-4; 8-2; 9-3; 10-1; 11-4; 12-2; 13-2; 14-1; 15-3; 16-3; 17-3; 18- 2; 19- 3; 20-4; 21- 3; 22-3; 23-1; 24-1; 25-1; 26-4; 27-3; 28-4; 29-2; 30-3; 31-1; 32-1; 33-3; 34-4; 35-1; 36-1; 37-3; 38-2; 39- 2; 40-1; 41-1; 42-3; 43-1; 44-4; 45-3; 46-2; 47-1; 48-4; 49-1; 50-3; 51-2; 52-1; 53-1; 54-4; 55-4; 56-2; 57-3; 58- 1; 59- 3; 60-2; 61-4; 62-2; 63-1; 64-3; 65-2; 66-4; 67-3; 68-3; 69-4; 70-1; 71-2; 72-3; 73-1; 74-4; 75-4; 76-2; 77-1; 78-3; 79-4; 80-1; 81-2; 82-2; 83-4; 84-1; 85-3; 86-2; 87-3; 88-4; 89-1; 90-4; 91-2; 92-3; 93-4; 94-2; 95-1; 96-1; 97-2; 98-2; 99-3; 100-1; 101-3; 102-1; 103-4; 104-2; 105-2; 106-4; 107-3; 108-1&2; 139- 3; 140-2; 141-4; 142-1; 143-2; 144-4; 145-1; 146-3; 147-3; 148-1; 149-4; 150-2; 151-1; 152-2; 153-3; 154-4; 155-2; 156-3; 157-1; 158-2; 159-4; 160-4; 161-3; 162-1; 163-2; 164-2; 165-3; 166-3; 167-1; 168-1; 169-1; 170-4.**

www.eenadupratibha.net